ఫీజుల భారం



- ప్రైవేటు పాఠశాలల్లో అడ్డగోలుగా వసూళ్లు
- తల్లిదండ్రులకు భారంగా మారిన పిల్లల చదువు
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- ఆందోళనలో పేద, మధ్య తరగతి ప్రజలు

“ జూన్ వచ్చిందంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టానుసారంగా అడ్డగోలుగా వసూలు చేసే ఫీజులే ఇందుకు కారణం. వేలకు వేలు డొనేషన్లు, పుస్తకాలు, పెన్నులు, నోట్ బుక్‌లు, టైలు అంటూ ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో 25శాతం సీట్లు పేదలకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన కూడా జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఏటా ఫీజుల భారం తప్పడం లేదు.

▪ ఆసిఫాబాద్

జిల్లాలో ప్రైవేటు స్కూళ్లలో స్థాయిని బట్టి విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కేజీకి రూ.8వేల నుంచి రూ10వేలు, యూకేజీకి రూ.10వేల నుంచి రూ12వేలు, 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు రూ15వేల నుంచి రూ18 వేలు,6వ తరగతి నుంచి 8వతరగతి వరకు 18వేల నుంచి రూ20వేలు,9, 10తర గతులకు రూ.22,000 నుంచి రూ.25,000 ఫీజులను వసూలు చేస్తున్నారు. దీంతో పాటు స్కూల్ వ్యాన్ ఫీజు అదనం. తమ పిల్లలకు ప్రభుత్వపాఠశాలల కన్నా నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో ఉండే తల్లిదండ్రుల ఆశలను ప్రైవేటుపాఠశాలల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పాఠశాలలు ఏర్పాటు చేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈనెల12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తమ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాలతో పాటు పోటీపరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ప్రగతిని చూపిస్తూ ప్రచార కార్యక్రమాలను శ్రీకారం చుట్టి విస్తృత ప్రచారం చేపడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, దుస్తులతోపాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ అవకాశాన్ని సొమ్ము చేసుకునేందుకు ప్రైవేటు యాజమాన్యాలు తగిన వ్యూహంతో ముందుకు సాగుతున్నాయి. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది ఫీజులు మరింత పెంచారు.

● ప్రైవేటు వైపే మొగ్గు

జిల్లా వ్యాప్తంగా 110కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలపై ఫీజుల నియంత్రణ లేకపోవడంతో ఆయా పాఠశాలల యజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు దండుకుంటున్నాయి. ఆయా పాఠశాలల విద్యాప్రమాణాలు, ఇతర వసతులను బట్టి ఏడాదికి రూ.10నుంచి రూ.25వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో పాటు యూనిఫాం దుస్తులు, పుస్తకాలు, షూస్, టై, బెల్టులతోపాటు స్కూల్ వ్యాన్ ఫీజు అదనంగా వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రభుత్వం ప్రకటించినా ఎక్కడా పనిచేసిన దాఖలాలు లేవు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం జీవోనెం.91ని జారీచేసినా జిల్లాలో అమలుకు నోచుకోవడంలేదు. దీంతో నియంత్రణ కొరవడి ప్రైవేటు దోపిడీ మితిమీరుతోంది. డొనేషన్లు ఫీజులను నియంత్రించాలని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అదించాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటులో చదివించాలన్న తపన ప్రైవేటు యజమాన్యాలకు వరంగా మారింది.

● విద్యాహక్కు చట్టానికి తూట్లు

జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. ఈ చట్టం ప్రకారం పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు. చట్టం అమలయ్యేలా చూడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. పద్నాలుగేళ్ల లోపు విద్యాలందరికీ ఉచిత విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని ప్రవేశపెట్టింది. ప్రైవేటు పాఠశాలల్లోనూ పేదవిద్యార్థులకు ఉచిత విద్యనందించాలని నిర్దేశించింది. 25శాతం సీట్లు ఎలాంటి ఫీజు వసూలు చేయకుండా ప్రవేశం కల్పించాలి. ప్రవేశాలన్నీ లాటరీ పద్ధతిన నిర్వహించాలి. 8వ తరగతి పూర్తైన విద్యార్థులకు ప్రాథమిక విద్య పూర్తైనట్లు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి. ప్రభుత్వ గుర్తింపు లేకుండా ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేయకూడదు. అర్హత కలిగిన ఉపాధ్యాయులనే నియమించాలి. పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి. జిల్లాలో ఏ పాఠశాలలో ఈ నిబంధనలు అమలు కావడం లేదు. పాఠశాల అభివృద్ధి, సంక్షేమం, క్రీడలు, పరీక్ష రుసుము, సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్యాలతో కలిసి పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ సూచన మేరకు ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా అమలు కావడం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో అన్ని వసతులతో ఉంటేనే గ్రామీణప్రాంతాల్లో రూ.8వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.12వేలు వసూలు చేయాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ అమలు కావటం లేదు.

ఫీజులను నియంత్రించాలి..
- చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి. ఏటేటా ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచడం పేద విద్యార్థులకు భారంగా మారుతోంది. పేద విద్యార్థులకు 25శాతం ఉచితంగా సీట్లు ఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వ ఆమోదం లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. విద్యా హక్కుచట్టం పకడ్బందీగా అమలు చేసి పేరెంట్స్ కమిటీ సూచన మేరకే ఫీజులు తీసుకోవాలి.

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం: కలెక్టర్



కబడ్డీ ఆడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూన్ 19: పిల్లల మానసిక, శారీరక అభివృద్ధిలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లాకేంద్రం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ధ్రుడత్వాన్ని కలిగించడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల్లో స్నేహభావం, ఐక్యమత్యం పెంపొందుతాయన్నారు. ఒక జట్టుగా ఉండడంవల్ల కలిగే లాభాలనువివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో ముందుకుసాగాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవుతూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు గొప్పలక్ష్యంతో నిర్వహించిన బడిబాట కార్యక్రమం మంచిఫలితాలను సాధించిందన్నారు. ఆయనవెంట డీఈవోఅశోక్, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, జూన్ 19: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 66మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ షైమద్, తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జైనూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, జూన్ 19: ఆసిఫాబాద్ పట్టణంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు నివాసంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆపార్టీ అధినేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బాలేష్‌గౌడ్, చరణ్, మల్లేష్‌యాదవ్, అబ్దుల్లా, అసద్, గోపాల్‌నాయక్, మహేష్‌గౌడ్, రఫీక్, అమన్,రమేష్, మారుపతి, కలీం తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో న్యాయమైనపాలన కొనసాగుతుందని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆపార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావ్ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. 30పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు



రోడ్డుపై గుంతల్లో మొరం పోయిస్తున్న రిజ్వాన్

కెరమెరి, జూన్ 19: ఆసిఫాబాద్-ఆదిలాబాద్ ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో ధనోర గ్రామానికి చెందిన యువకుడు రిజ్వాన్ తనసొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతు చేపట్టారు. బుధవారం సుల్తాన్‌గూడ వంతెనవద్ద, ఇతరప్రాంతాల్లో రోడ్డుపై మట్టినిపోయించి గుంతలనుపూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ద్విచక్ర వాహనాలు నీటి గుంతల్లోపడి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గుంతలను పూడ్చివేయించినట్లు తెలిపారు.

వాంకిడిలో వైద్యసిబ్బంది ర్యాలీ



వాంకిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వాంకిడి, జూన్ 19: ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికిల్‌సెల్‌పై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. జూలై3వరకు సికిల్‌సెల్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి వినయ్‌తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జైనూర్: మండలకేంద్రంలోని ఆసుపత్రిలో బుధవారం ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవాన్ని వైస్‌ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, వైద్యాధికారి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామాల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి తగిన అవగాహన కల్పించి వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాంబలక్ష్మి, రమేష్, మలేరియా సబ్‌యునిట్ అధికారి జాదవ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నులి పురుగుల నివారణ దినోత్సవం

కెరమెరి, జూన్ 19: మండలంలోని అన్నిగ్రామాల్లో గురువారం నిర్వహించే నులిపురుగుల నివారణదినోత్సవాన్ని విజయవంతంచేయాలని ఎంపీడీవో అంజద్‌పాషా తెలిపారు. ప్రభుత్వప్రైవేటు, ఐసీడీఎస్ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

సీఎం దృష్టికి పోడు సమస్య



సీఎంకు పోడుసమస్య వివరిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జూన్ 18: సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి పోడుసమస్యలను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మంగళవారం రాత్రి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని పోడుభూములను అటవీశాఖ అధికారులు తిరిగి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పట్టాలిచ్చిన భూములను కూడా వదలటం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై త్వరలోనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషిచేస్తానని సీఎం తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

‘జాతీయ నులి పురుగుల నివారణ’ను విజయవంతం చేయాలి: డీఎంహెచ్‌వో

ఆసిఫాబాద్, జూన్ 19: ఈనెల20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి తుకారాంభట్ ఒక ప్రకటనలో కోరారు. 1-19సంవత్సరాల వయస్సు పిల్లలు జిల్లాలో 1,73,494 మంది ఉన్నారన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలతోపాటు బడిబయట ఉన్నపిల్లలకు మాత్రలు ఇస్తామన్నారు. నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకోవడం పిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమని అన్నారు. ఏదైనా కారణం చేత పిల్లలు ఈనెల20న మాత్రలు తీసుకోనట్లయితే జూన్27న మరోసారి అవకాశం ఉంటుందన్నారు. నులి పురుగుల నివారణ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన అనంతరం అందించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులకు తెలియపర్చాలన్నారు. పిల్లలకు మాత్రలు అందించే ముందు వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని ఆరోగ్యంగా ఉంటేనే అందించాలని సూచించారు. పిల్లలెవరికీ మాత్రలు ఇంటి వద్దకు ఇవ్వకూడదన్నారు.

ట్రాక్టర్ అదుపు తప్పి ఒకరి మృతి

లింగాపూర్, జూన్ 19: మండలంలోని ఎల్లాపటార్ గ్రామంలో ట్రాక్టర్ అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో గ్రామానికి చెందిన మహ్మద్ అఫ్సర్ మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహ్మద్ అఫ్సర్, హాకాని ఇద్దరు అన్నదమ్ములు. ఇద్దరూకలిసి ట్రాక్టర్‌తో చేను దున్నేందుకు వెళ్లారు. అఫ్సర్‌చేను దున్నుతున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనున్న లోయలో పడింది. దీంతో ట్రాక్టర్‌పైనున్న మహ్మద్ అఫ్సర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఇది గమనించిన హాకాని వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించగా అప్పటికే అఫ్సర్ మృతిచెందినట్లు గమనించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ బాలిక మిస్సింగ్: కేసు నమోదు

దహెగాం, జూన్ 19: మండలంలోని బీబ్రా గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక(17) అదృశ్యమైంది. ఎస్సైరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఇంట్లో వారందరు వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంట్లోనుంచి వెళ్లినబాలిక తిరిగి రాలేదు. బంధువులు, సమీపగ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మిషన్ భగీరథ సర్వే పరిశీలన

సిర్పూర్(టి), జూన్ 19: మండలంలోని పారిగాం, కర్జపల్లి, లోన్‌వెల్లి గ్రామాల్లో మిషన్‌భగీరథ సర్వేను బుధవారం డీఎల్‌పీవో, ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా చేపట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. హుడ్కిలి నర్సరీలను పరిశీలించారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి: కలెక్టర్

ఆసిఫాబాద్, జూన్ 19: జిల్లాలోనిగి రిజనప్రాంతాల అభివృద్ధికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఈనెల12న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా వాంకిడి మండలం సవ్వాతి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లాలోని పలుశాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. విద్య, భవనాలు, రోడ్డు భవనాలు, ఇళ్లసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్నది వర్షాకాలం కావడంతో గిరిజన గ్రామాల్లో అత్యవసరమైనచోట రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు సత్వరమే చేపట్టాలన్నారు. విద్య, వైద్యానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమశాఖాధికారి భాస్కర్, డీఈవో అశోక్, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి రమాదేవి, డీపీవో భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



తిర్యాణిలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తిర్యాణి: విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల గోదాం ను, ధరల పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులు అమ్మాలని డీలర్లను ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాన్ని సీజ్‌చేస్తామన్నారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువుల నిలువల వివరాలను రోజువారీగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని, రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్ర పర్చుకోవాలని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీవిత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలన్నారు. ఆయనవెంట జిల్లా వ్యవసాయాధి కారి శ్రీనివాసరావు, ఏవో తిరుమలేష్ తదితరులున్నారు.

తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలి



ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణస్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

కౌటాల, జూన్ 19: తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2008లో ప్రాజెక్టు శంకుస్థాపన చేసి రూ.11వేల కోట్లు ఖర్చు చేసి కాలువలు తీసి ఉన్న ప్రాజెక్టును బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును ముందుకు తెచ్చి లక్షయాభై వేల ఖర్చు చేసిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నుంచి ఒక లిఫ్టు ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు నీరు వచ్చే ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరంను ముందుక తెచ్చిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ జిల్లాలకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు తప్ప ఇంకొక ప్రత్యామ్నాయం లేదన్నారు. వెంటనే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ప్రారంభించి ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు చాంద్‌పాషా, లాల్‌కుమార్, శ్రీనివాస్, పోశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రెండు దుకాణాల్లో చోరీ

● రూ.2.47 లక్షల చోరీ ● డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు



డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలిస్తున్న పోలీసులు

బెజ్జూరు, జూన్ 19: బెజ్జూరు మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారు. మండల కేంద్రంలోని దీక్షిత ఫర్టిలైజర్ షాపులో రూ.2.38 లక్షలు, గొల్లపల్లి బలరాం ఆన్‌లైన్ సెంటర్‌లో రూ.9 వేలు దొంగలించారు. రాత్రి 11గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు తలకు సంచిని ముసుగుగా వేసుకొని ఫర్టిలైజర్ దుకాణం వెనకభాగం తలుపు పగలగట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న నగదును దొంగిలించారు. బలరాం ఆన్‌లైన్‌సెంటర్‌లో తలుపు పగులగట్టి కౌంటర్ లోని రూ.9వేల నగదును దొగలించారు. బుధవారం యజమానులు షాపుతెరిచి చూసేసరికి కౌంటర్లలో ఉన్న నగదు లేకపోవడంతో ఆందోళన చెందారు. ఈ విష యమై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై విక్రం చోరీకి పాల్పడ్డ దుకాణలను పరిశీలించారు. సీసీ కెమె రాలను పరిశీలించగా లోనికి చొరబడిన వ్యక్తి తలకు ముసుగువేసుకొని ఉండడంతో గుర్తు పట్టలేకపోయారు. కాగా డాగ్‌స్క్వాడ్ బృందంతో తనిఖీ చేపట్టారు. ఈ విషయమై ఎస్సైని సంప్రదించగా దుకాణాల యజమానులు కవ్వాల సాయి, బలరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

దహెగాం, జూన్ 19: ప్రభుత్వం బాలిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్సీ దండె విఠల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం వద్దని, శాశ్వతఉద్యోగం కల్పించి మనోధైర్యం కల్పించాలన్నారు. నిరుపేద కటుంబం కావడంతో ప్రభుత్వం వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. కలెక్టర్‌కు, జిల్లా ఇన్‌చార్జిమంత్రి సీత క్కను కలిసి మాట్లాడడంతోపాటు వినతిపత్రాలు అందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకో వాలని కోరుతానని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు చేపట్టాలన్నారు. అనంతరం తనవంతుగా ఆర్థికసాయాన్ని అందించారు. ఆయనవెంట ప్రశాంత్, షాకీర్, తదితరులున్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

సిర్పూర్(యు), జూన్ 19: మండలంలోని అలీగూడ గిరిజన సంక్షేమశాఖ ప్రాథమికపాఠశాలను బుధవారం మహగాం స్కూల్ కాంప్లెక్స్ ఎస్‌ఆర్పీ మారుతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.



రెండోరోజు ఈపీ ఆపరేటర్ పరీక్షలు

శ్రీరాంపూర్, జూన్ 19 : ఈపీ ఆపరేటర్ ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం రెండోరోజు కొనసాగాయి. 135మందికిగాను 123మంది హాజరుకాగా, 65మంది రాతపరీక్షకు అర్హతసాధించారు. కార్యక్రమంలో పరీక్షల కన్వీనర్, ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డి, పర్యవేక్షణ అధికారి అజయ్‌కుమార్, నిర్వహణకమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, పి అరవిందరావు, చిరంవులు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్ పరీక్షలు పూర్తి

మందమర్రిటౌన్: పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో రెండురోజులుగా జరుగుతున్న మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల ఈపీ ఆపరేటర్ ట్రైనీడ్రైవింగ్ ప్రొఫిషెన్సీ పోస్టుల పరీక్షలు బుధవారం ముగిశాయి. ఈపోస్టులకు 191మంది దరఖాస్తు చేసుకున్నారని యాజమాన్యం తెలిపింది. ఇందులో 87మంది ఉత్తీర్ణత సాధించారని, వీరికి ఈనెల30న కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహిస్తామని సింగరేణి యాజమాన్యం తెలిపింది.

డిస్మిస్‌లను వెంటనే నిలిపివేయాలి

శ్రీరాంపూర్, జూన్ 19: శ్రీరాంపూర్ ఏరియాలో డిస్మిస్‌లను వెంటనే నిలిపివేయాలని హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, ఏరియా కార్యదర్శి వి అనిల్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొంతకాలంగా వివిధ కారణాలతో గైర్హాజరైన కార్మికుల జాబితా తయారు చేసి వారిని యాజమాన్యం డిస్మిస్ చేసిందని ఆరోపించారు. డిస్మిస్ లేఖలను గనులకు పంపకుండా నేరుగా ఇంటికే రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పంపుతున్నారన్నారు. గత గుర్తింపు సంఘం హయాంలో డిస్మిస్‌లను తీవ్రంగా వ్యతిరేకించిన ఏఐటీయూసీ ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఆ యూనియన్ వైఫల్యం వల్లనే కార్మికుల డిస్మిస్‌లు జరుగుతున్నాయని ఆరోపించారు. ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టకుండా కేవలం పైరవీలకు పెద్దపీట వేసి యాజమాన్యం తొత్తుగా మారిందని దుయ్యబట్టారు. డిస్మిస్‌లను అడ్డుకోలేని ఏఐటీయూసీ నాయకులను నిలదీయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. డిస్మిస్‌లను నిలిపివేయని పక్షంలో ఆందోళనలు చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

దుమ్ము నివారణకు కృషి : జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జూన్ 19: కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో దుమ్ము నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు జీఎం బి సంజీవరెడ్డి తెలిపారు. శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో డస్ట్ సప్రెషన్, ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దుమ్ముతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నా రని, నిబంధనల ప్రకారం తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అనంతరం సీహెచ్‌పీ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ ప్రాంతాన్ని గ్రీన్‌జోన్‌గా ప్రకటించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తం రెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, డీజీఎం(సీహెచ్‌పీ) డి వెంకటేశ్వరరావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

మందమర్రి టౌన్, జూన్ 19: విద్యార్థులు లక్ష్యం చేరుకునేందుకు క్రమశిక్షణతో చదవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తెలిపారు. బుధవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఇంటరాక్టీవ్ ప్యానెల్ ప్రారంభానికి వారు హాజరై మాట్లాడారు. చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు సిద్ద య్య, నాయకులు దుర్గం నరేష్, వజీర్ సుల్తాన్, కాంపెల్లి సమ్మ య్య, గుడ్ల రమేష్, దుర్గం ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వాక్ ఫర్ యోగా కార్యక్రమం

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 19: జిల్లా కేంద్రంలో బుధవారం అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మైత్రియోగా ప్రకృతి చికిత్స కేంద్రం, స్వామి వివేకానంద యోగా ట్రస్టు, బాయ్స్ హైస్ స్కూల్ ఫిట్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో యోగా వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువులు సుకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్,గోపి, సాయికృష్ణ, నాగార్జు, సంధ్య, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి క్వార్టర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయొద్దు

బెల్లంపల్లి, జూన్ 19 : బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి క్వార్టర్లకు విద్యు త్ సరఫరా నిలిపివేయవద్దని బుధవారం మందమర్రి ఏరియా జీఎంకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొంత కాలంగా సింగరేణి యాజమాన్యం క్వార్టర్లకు విద్యుత్ సరఫరా చేస్తుందని , బెల్లంపల్లి ఏరియాలోని గనులు మూతపడిన నేపథ్యంలో కార్మికులు ఇతర ప్రాంతతలకు వెళ్లగా మరికొందరు కార్మికులు క్వార్టర్లలో నివసిస్తున్నారన్నారు. ఇటీవల సింగరేణి యాజమాన్యం క్వార్టర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసిందని తెలిపారు. స్పందించిన జీఎం మనోహర్ స్పందించి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి జేఈ కృష్ణరెడ్డి,ఏఈ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ శ్వేత, కాంగ్రెస్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

ఇద్దరికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

జైపూర్, జూన్ 19: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో కోర్టుకు హాజరు కాని ఇద్దరు ముద్దాయిలకు బుధవారం చెన్నూరు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి రవి నాన్‌బెయి లబుల్ వారెంట్ జారీ చేశారు. ఇందారం గ్రామానికి చెందిన పయ్యావుల సంతోష్, శ్రీరాంపూర్‌కు చెందిన మహ్మద్ మున్నా ఉన్నారని ఎస్సై శ్రీధర్ తెలిపారు.

'నీట్ రద్దు చేయాలి'

కన్నెపల్లి, జూన్ 19: నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా మారిందని, దీన్ని రద్దు చేయాలని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం కన్నెపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పరీక్షల అవకతవకలపై న్యాయ విచారణ జరిపించా లని కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీ నామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రాహుల్, జీవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

నెన్నెల, జూన్ 19: గ్రామీణ ప్రాంత ప్రజలు సికిల్‌సెల్ ఎనిమియాపై అవగాహన కలిగిఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నారాయణ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

జన్నారం, జూన్ 19: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్త తాళ్లపల్లి రాజేశ్వర్ తెలిపారు. రాజీనామా పత్రాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జీ జాన్సన్ నాయక్‌కు పంపించారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

జన్నారం, జూన్ 19: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్క రించాలని బుధవారం ఐసీడీఎస్ డీడబ్ల్యూవోకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో రమాదేవి, పద్మ,బుచ్చమ్మ,కృప పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలను పరిష్కరించాలి

జన్నారం, జూన్ 19: కళాకారుల సమస్యలను పరిష్కరించాలని బుధవా రం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆదర్శ కళా సమితి కళాకారు లు వినతి పత్రం అందించారు.. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజలింగం, ఉపాధ్యక్షుడు ఆకుల నరేష్, రమేశ్, రాజన్న, రాజు, అశోక్ పాల్గొన్నారు.

'పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

లక్షెట్టిపేటరూరల్, జూన్ 19: లక్షెట్టిపేట పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం లక్షెట్టిపేట ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో చిప్పకుర్తి శ్రీనివాస్, బచ్చలి ప్రవీణ్‌కుమార్, చేరాల వంశీ, పురెళ్ల నితీష్ పాల్గొన్నారు.

సికిల్ సెల్ నివారణకు కృషి చేయాలి

దండేపల్లి, జూన్ 19: సికిల్ సెల్ అనీమియా నివారణకు కృషి చేయాలని దండేపల్లి మం డల పరిషత్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బుధవారం దండేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యా ర్థులకు రక్తహీతన నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్, ముత్తె రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

సంధ్యా 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.25am
GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



OCEAN FILM ENTERTAINMENT THROUGH - V.R.KOLLI - 9849761038/9966973749

రేపే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739

రేపే బ్రహ్మాండమైన విడుదల


సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
CHANDU ENTERTAINMENTS 9912499933

రేపే బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



VISHNU VARSHINI CREATIONS THRO MEGANA FILMS 9246585220/8897866661

రేపే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సినిమా వార్తల కోసం www.andhrajyothy.com ను క్లిక్ చేయండి



ప్రజా సేవలో విశాఖ ట్రస్టు

- తాగు నీరు, విద్యాభివృద్ధికి కృషి - 25 ఏళ్లుగా కొనసాగిస్తున్న కాక వెంకటస్వామి కుటుంబీకులు

మందమర్రి టౌన్, జూన్ 19: దివంగత కాకా వెంకటస్వామి ప్రారంభించిన విశాఖ చారిటబుల్ ట్రస్టు ప్రజా సేవలో 25 ఏళ్ల పూర్తి చేసుకుంది. 1999లో ప్రజలకు అండగా నిలవాలని ఈ ట్రస్టుకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఆయన వారసత్వంగా కుమారులు వివేక్‌వెంకటస్వామి, వినోద్‌వెంకటస్వామి ప్రజలకు సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు. ట్రస్టు సేవలను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పర్యవేక్షిస్తున్నారు. మారుమూల గ్రామాల్లో తాగునీటితో ఇబ్బం దులు పడే ప్రజలకు విశాఖ ట్రస్టు ద్వారా బోర్‌వెల్స్ వేయించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. పలు చోట్ల వేసవిలో ట్యాంకర్ల ద్వారా తాగు నీటి సరఫరా చేయిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా బెంచీలను అం దజేస్తున్నారు. వర్షాకాలంలో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తడిచిపోకుండా గొడు గులు అందజేస్తు న్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ట్రస్టు ద్వారా చేయూతనందిస్తున్నారు. క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు వెంకటస్వామి పేరిట స్మారక టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారు. యువత క్రీడలపై దృష్టి సారించేలా క్రీడా కిట్లు అందజేస్తూ ప్రోత్సహి స్తున్నారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా రామగుండంలో లయన్స్ క్లబ్‌కు దివ్యాంగులకు పరికరాల కోసం పది లక్షల ఆర్థిక సహా యాన్ని ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ ట్రస్టు ద్వారా వందకు పైగా అంబేద్కర్ విగ్రహాలను పంపిణీ చేశారు. అంతే కాకుండా మహనీయుల విగ్రహాలను సైతం పంపిణీ చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాల కోసం చేయూ తనిస్తున్నారు. ట్రస్టు ఏర్పాటు చేసి 25 ఏళ్ల పూర్తయిన నేపథ్యం లో గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సేవలను నిరంతరం కొనసాగిస్తాం..



విశాఖ ట్రస్టు సేవలు నిరంతరం కొనసాగిస్తాం. మా తండ్రి దివంగత కాకా వెంకట స్వామి ఆలోచనల నుంచి పుట్టిందే విశాఖ చారిటబుల్ ట్రస్టు. రెండున్నర దశాబ్దాలుగా ఆటంకం లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, దివ్యాంగులకు కృత్రిమ పరికరాలను అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పేదలకు ఎలాంటి సాయం అవసరం ఉన్నా చేయూతనిస్తాం.

- వివేక్ వెంకటస్వామి, ట్రస్టు మేనేజర్, చెన్నూరు ఎమ్మెల్యే



విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, సభ్యులు (ఫైల్)





అద్దె చెల్లించడం లేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం



ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేస్తున్న యాజమాని

కన్నెపల్లి, జూన్ 19: మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో అద్దె చెల్లించలేదని ఇంటి యజమాని ఎంపీడీవో కార్యాలయానికి బుధ వారం తాళం వేశాడు. నూతనంగా ఏర్పడిన కన్నెపల్లి మండలంలో 2018 జూలైలో ఎంపీడీవో కార్యాలయం కోసం ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. నెలకు రూ. 4,500 రూపాయల చొప్పున అద్దె చెల్లించవలసి ఉంది. ప్రస్తుతం 26 నెలలుగా అద్దె చెల్లించలేదు. దీంతో భవనం యాజ మాని బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశాడు. తనకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని అడిగితే అధికారులు కాలం వెళ్లదీస్తున్నారని యాజమాని మురళీధర్‌రావు వాపోయాడు. తనకు రూ. 1.17 లక్షలు అద్దె రావాల్సి ఉందని, మొత్తం డబ్బులు చెల్లిం చేంత వరకు ఎంపీడీవో కార్యాలయం తాళం తీసేది లేదని తేల్చి చెప్పాడు. విషయం తెలుసుకున్న కన్నెపల్లి ఇన్‌చార్జీ ఎంపీడీవో గంగమోహన్ ఉన్నతాధికారులతో మాట్లాడి ఇంటి యాజమానికి రూ. 72 వేల చెక్కును అందజేయడంతో సమస్య సద్దుమణిగింది.

సికిల్‌సెల్‌పై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రిరూరల్, జూన్ 19: సికిల్‌సెల్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం ఆదర్శ పాఠశాలలో జరిగిన సికిల్ ఎనీమియా అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఈ వ్యాధిని తరిమికొట్టేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీఓదెలు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎంపీవో బీరయ్య, ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డిపాల్గొన్నారు.

- పనులను పరిశీలించిన కలెక్టర్

మండలంలోని సారంగపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీఆధ్వర్యంలో జరుగుతున్న పనులను కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో బీరయ్య, కార్యదర్శి వీరేందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మందమర్రి ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. కలెక్టర్‌కు అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టర్ మా ట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిం చాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో బీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పలు మండలాల్లో వర్షం



బెజ్జూరులో కురుస్తున్న వర్షం



దహెగాంలో విరిగిపడ్డ చెట్టు



గాయపడ్డ తిరుమల్

బెజ్జూరు/దహెగాం, జూన్ 19: బెజ్జూరు మండలంలో బుధవారం వర్షం కురిసింది. కొన్ని రోజులుగా రైతులు వర్షం కోసం ఎదురుచూస్తుండగా కురిసిన వర్షం పంటలకు ఊపిరి పోసింది. మొదటిసారి కురిసిన వర్షాలకు విత్తుకున్న విత్తనాలు మొలకెత్తక పోవడంతో రెండో సారి కొంతమంది రైతులు విత్తనాలను వేశారు. కాగా కురిసిన వర్షంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దహెగాంమండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి బొప్పారం భీమన్న ఆలయంవద్ద ఉన్న వంద సంవత్సరాల బూర్గు చెట్టు మంగళవారం సాయంత్రం గాలివాన బీభత్సానికి విరిగి పడింది. బూరుగు చెట్టు విరిగి వేపచెట్టుపై పడింది. దేవులగూడలో మేకలు మేపడానికి వెళ్లిన జరుపుల తిరుమల్(50)పై చెట్టువిరిగి మీదప డింది. వెంటనే గ్రామస్థులు అతన్ని బయటకు తీసి మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. తిరుమల్ తలకు, మోకాళ్లపై గాయాలైనట్లు తెలిపారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత



విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న సుధీర్, ఉపాధ్యాయులు

కెరమెరి, జూన్ 19: మండలంలోని సావర్‌ఖేడ యూపీఎస్‌పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త ఎస్వీఎస్ కంపెనీడైరెక్టర్ డాక్టర్ కె సుధీర్ బుధ వారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పాఠశాల గురించి తెలుసుకున్న ఆయన గత సంవత్సరం 5వతరగతిలో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎస్‌సాయితీకి రూ.5వేలు, కె అభిరాంకు రూ.3వేలు, ఎరఘువీర్‌కు రూ.2వేల అందజేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారిప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు రంగయ్య, గ్రామపటేల్ మొండి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో వస్తున్న మహిళలు

దహెగాం, జూన్ 19: మండల కేంద్రంలో బుధవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. నల్లపోచమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహాల ప్రతిష్ఠాపన వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులంతా బోనాలు నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి పాడిపంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న అధికారులు

బెజ్జూరు, జూన్ 19: మండల కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు ఈసీసీఈ ట్రైనింగ్ ఇచ్చారు. పిల్లల మెదడు అభివృద్ధి, పాటలు, ఆటలు, కథల ప్రాముఖ్యత గురించి వివరించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా గతంలో ఉన్న పూర్వ ప్రాథమికవిద్య విధానాన్ని సరళీకృతం చేస్తూ కొత్తగా పొందుపరిచిన విషయాలపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, సూపర్ వైజర్ కరుణ, షాకీరాబేగం, శంకరమ్మ, హసీనాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

బెల్లంపల్లి, జూన్ 19: రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బుధవారం పట్టణంలోనిమున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశానికి అతిథిగా హాజరై మాట్లాడారు.దోమలు, ఈగల నివారణకు నాలుగు స్ప్రేయింగ్ మిషన్‌లను కొనుగోలు చేయడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అలాగే వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, అబివృద్ధి పనుల కోసం తమ వార్డులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కౌన్సిలర్‌లను కోరారు. 2వ వార్డులో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేక నిధులు కేటాయించాలని కౌన్సిలర్ అప్సర్ వినతి పత్రం అందించారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు

శ్రీరాంపూర్, జూన్ 19: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీరాంపూర్ సీఐ మోహన్, ఎస్ఐ సంతోష్ అన్నారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా శ్రీరాంపూర్ కొత్తరోడ్డు ఏరియాలో ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ఆధార్‌కార్డులను పరిశీలిస్తూ వివరాలు తెలుసుకున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

రెబ్బెన, జూన్ 18: కైరిగూడ, గోలేటిలో గుడుంబాస్థావరాలపై ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దీపక్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 800లీటర్ల బెల్లంపానకం నేలమట్టం చేశారు. అలాగే 12 లీటర్ల నాటుసారాను స్వాధీనంచేసుకున్నారు. దాడు ల్లో ఎస్సైలు రమేష్, సంధ్యారాణి, టాస్క్‌ఫోర్సు ఎస్సై రాజేశ్వర్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి నిధులు మంజూరు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న భీంరావు

సిర్పూర్(యు), జూన్ 19: మండలంలోని బండేయేర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల మూంజీగూడ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల వీటీడీఏ చైర్మన్ కుమ్ర భీంరావు దేవాదాయశాఖ డైరెక్టర్ హన్మంత్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ విషయమై దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను గతంలో కలిసి విన్నవించామన్నారు. ఈసందర్భంగా వారు సానుకులంగా స్పందించారన్నారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జూరు, జూన్ 19: మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన దుర్గందేవాజీని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. దేవాజీ ఓదినపత్రికలో పాత్రికేయుడిగా పని చేస్తుండగా ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో బాధితుడిని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ఘాటెక్కిన కూరగాయల ధరలు

జైనూర్, జూన్ 19: రోజురోజుకు కూరగాయల ధరలు ఘాటెక్కిపోతున్నాయి. మండలం కేంద్రంలో బుధవారం టమాట కిలోకు 80 రూపాయలు, మిర్చి కిలోకు 120రూపాయలు, ఉల్లిగడ్డ రూ.50, మిగతా కూరగాయల ధరలు కూడా ఆకాశన్నంటున్న తరుణంలో కిలోకు బదులుగా అర్ధ కిలో, పావు కిలో మాత్రమే వినియోగ దారులు కొనుగోలు చేస్తున్నారు. మండలంలోని పొలాస, జామ్ని, జైనూరు, జండాగూడ, పవర్‌గూడ తదితర గ్రామాల్లో రైతులు అధికంగా కూరగాయల సాగు చేస్తుండేవారు. కానీ ఈ వానాకాలం కూరగాయల సాగు గణనీయంగా తగ్గింది.

భూ సాధన పరిరక్షణ సమితి

బెజ్జూరు, జూన్ 19: మండలంలోని లంబాడీగూడలో బుధవారం భూసాధన పరిరక్షణ సమితి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దిగంబర్, గౌరవ అధ్యక్షుడిగా మోహన్, ఉపాధ్యక్షుడడిగా భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మయ్య, లింగయ్య, సభ్యులుగా జలపతి, సుగుణాకర్, తిరుపతి, సత్తయ్య, జనార్ధన్, పాపయ్య, రామయ్య, జోగయ్య, బాలకృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకుడు చిన్నయ్య పాల్గొన్నారు.





సాంకేతిక కేంద్రాలకు కొత్త రూపం



ప్రభుత్వ భూమి అని ఇటీవల బోర్డు పెట్టిన అధికారులు (ఫైల్)

- రూ. 5 కోట్ల వ్యయంతో భవనాలు, మౌలిక వసతులు
- నస్పూర్‌లో ఐటీఐకి స్థలం కేటాయింపు
- సర్వే నంబరు 119లో 2.04 ఎకరాల భూమి కేటాయింపు

నస్పూర్, జూన్ 19: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను అధునా తన సాంకేతిక కేంద్రాలు (ఏటీసీ)గా మారనున్నాయి. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టింది. ఇంటర్ స్థాయిలో విద్యార్థులకు పరిజ్ఞానాన్ని అందించి పేద, మధ్య తరగతి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాడానికి నిర్ణయం తీసుకుంది. ఉపాధికి దోహదం చేసే నూతన కోర్సులను ప్రవేశ పెట్టి ఐటీఐలకు కొత్త రూపం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. నిర్మాణం రంగం, టెక్నాలజీ రంగాలకు అనుగుణంగా మరిన్నీ కొత్త కోర్సుల ద్వారా ఉపాధిని పొందే ట్రేడ్స్ రానున్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల భవనాలు, పరికరాలు, మౌలిక సదుపాయాలను చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటీఐల ఆధునికీరణకు రూ. 2,324 కోట్లను కేటాయించగా నస్పూర్‌లో ఏర్పాటు చేసే అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌కు రూ. 5 కోట్లను కేటాయించింది. మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్లకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ఇప్పటికే టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు ఉపాధి కల్పనపై దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీఐలను అధునీకరణ చేసి కొత్త కోర్సులను తేవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా డిపార్టుమెంట్ ఆఫ్ ఎం ప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో టెండర్ ప్రక్రియ పూర్తయింది.

● స్థలం వివాదం కారణంగా..

నస్పూర్‌లో గతంలో ఐటీఐకి కేటాయించిన స్థల వివాదం కారణంగా ఐ టీఐ విషయం మరుగున పడింది. నస్పూర్ శివారులోని 119 లో గతంలో 2 ఎకరాల భూమి ప్రభుత్వం ఐటీఐకి కేటాయించి బోర్డును పెట్టారు. గత ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో బోర్డుకే పరిమిత మైంది. కొన్నాళ్ళకు ఆ స్థలం ఇతరుల చేతిలోకి వెళ్లడం, రెవెన్యూ శాఖ భూమిని తిరిగి తీసుకోవాలని ప్రయత్నం చేయగా ఓ వ్యక్తి కోర్టును ఆశ్ర యించాడు. భవనాలు, మౌలిక సదుపాయాల కోసం ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించడంతో స్థల అంశం మళ్లి తెరపైకి వచ్చింది. నెల రోజుల కిందట ఐటీఐకి చెందిన అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కేటాయించిన ఐటీఐ భవనాల పనులు మొదలయ్యాయని, నస్పూర్‌లో స్థలం వివాదంతో ఆగిపోయిందని అధికారులకు వివరించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అదనపు కలెక్టర్ మోతిలాల్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఆదేశాలు జారీ చేశారు. నస్పూర్‌లోని సర్వే నంబర్ 119లో వివాదం, కోర్టు కేసులు లేని భూమిని గుర్తించి రెండు ఎకరాల ఐటీఐకి కేటాయించాలని సూ చించారు. దీంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి నివేధికను తయారు చేసి అధికారులకు అందించారు. అధికారులు రెండు ఎకరాల నాలుగు గుంటల భూమిని ఐటీఐకి అప్పగించడానికి కసరత్తు పూర్తి చేశారు.

● కొత్త కోర్సులు ఇవే..

సింగరేణి హైస్కూల్ పాత భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఐటీఐలో ఐదు కోర్సులు ఎలక్ట్రీషన్, వెల్డర్, ఫిట్టర్, సోలార్ టెక్నిషియన్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రో గ్రామింగ్ అసిస్టెంట్ (కోపా)లో దాదాపు వంద మంది విద్యార్థులున్నారు. కొత్తగా ఐటీఐ అధునీకరణ డిమాండ్‌తో కొత్త కోర్సులు అందుబాటులోకి రావడంతో పాటుగా సీట్ల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మెకానిక్, ఇండస్ట్రీయల్ రొబొటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటో మిషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్), ఆర్టీషియన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూ తదితర కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. కొత్త కోర్సు లతో పాటు వర్క్‌షాప్‌గా ఉంటుందా, లేదా శ్రీరాంపూర్‌లో కొనసాగు తున్న ఐటీఐని ఇక్కడకు తరలించి తరగతులు నిర్వహిస్తారా అన్న విషయం తేలాల్సి ఉంది.

ఐటీఐకి రెండు ఎకరాలు

- శ్రీనివాస్, తహసీల్దార్

నస్పూర్ శివారులోని సర్వే నంబరు 119లో రెండు ఎకరాల భూమి కే టాయిస్తున్నాం. రెండు ఎకరాల భూమిని కేటాయింపు ప్రక్రియ పూర్తయిం ది. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం త్వరలో అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభుత్వం నిధులు కేటాయించింది..

- చందర్, ఐటీఐ ప్రిన్సిపల్

గతంలో ఐటీఐకి కేటాయించిన స్థలంలో నిర్మాణం జరుగలేదు. ప్రస్తు తం భవనం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించారు. కలెక్టర్‌ను కలిసి విషయం అయన దృష్టికి తీసుకెళ్లాం. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. స్థలం రాగానే పనులు మొదలు అవుతాయి. కొత్త కోర్సులు కూడా అందుబాటులోకి రానున్నాయి.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 19: మంచిర్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుమార్ దీపక్‌ను బుధవారం రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న జరిగిన రక్తదాతల దినోత్సవం సందర్భంగా మం చిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ గవర్నర్ అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుమిత్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ల తనిఖీ

చెన్నూరు, జూన్ 19: కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో 108 అంబులెన్స్ వాహనాలను ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా 108 వాహనాల ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని ప్రాథమిక వైద్య పరికరాలు, అందుబాటులో ఉన్న మందులు,మెడికల్ కిట్‌లను, రికార్డులను పరిశీలించారు. వాహన సిబ్బం దికి పలు సూచనలు చేశారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సంపత్, 108 సిబ్బంది పాల్గొన్నారు.

'అక్రమ కేసులు బనాయించడం సరికాదు'

భీమారం, జూన్ 19: ప్రజాస్వామ్యంలో పాలకులపై ప్రశ్నించే గొంతుకలపై అక్రమంగా కేసులు బనాయించడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజారమేష్ అన్నారు. బుధవారం భీమారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులపై ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. ఇటీవల భీమారంలోని ఫ్లాస్‌న్యూస్ సోషల్ మీడియా వేదికగా చెన్నూరు- మంచిర్యాల ప్రధాన రహదారిలోని జోడు వాగుల బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వంపై ప్రజల కష్టాలు తీరేదెన్నడు అని సోషల్ మీడియాలో చెన్నూరు ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగుర రాజ్‌కుమార్‌పై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. ఒక దళిత నాయకుడు ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇలాంటి అక్రమ కేసులు బనాయించారన్నారు. తప్పుడు కేసులు పెడితే భయపడేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడతామని చెప్పారు. గత ఎమ్మెల్యే బాల్క సుమన్ జోడువాగు వద్ద రోడ్డు నిర్మాణానికి అటవీ అనుమతులు, ప్రభుత్వ అనుమతులు తెచ్చినా ఎన్నికలు రావడంతో ఆగిపోయిందన్నారు. వెంటనే ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో ఎంపీపీలు సురేఖ, మంత్రి బాబు, జడ్పీటీసీ వేల్పుల బాపు, నాయకులు తిరుపతి, సమ్మయ్య, రాజ్‌కు మార్, ఏసయ్య, మధునయ్య, తిరుపతి, రాము, మణిదీపక్, రాజబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

2న మమత సహకార స్టోర్స్ పాలకవర్గం ఎన్నికలు

ఏసీసీ, జూన్ 19: మమత వినియోగదారుల సహకార సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ మంచిర్యాల పాలక మండలి ఎన్నికలను జూలై 2న నిర్వహించ నున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ సందీప్‌కు మార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 మంది సభ్యులకు గాను నామినేషన్‌లను ఈ నెల 24 నుంచి 27 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 28న నామినేషన్‌ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 9 కంటే ఎక్కువ నామినేషన్‌లు దాఖలైతే జులై 2న రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష

ఏసీసీ, జూన్ 19: దాడి కేసులో నిందితులకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ మంచిర్యాల జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సంపత్ బుధవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెలితే మందమర్రి మండలం పులి మడుగు గ్రామానికి చెందిన భుక్య బాబురావు, భుక్య భీమ, భుక్య ప్రవీణ్‌లు అదే గ్రామానికి చెందిన భుక్య లక్ష్మి అనే వివాహితతో గొడవ పెట్టుకున్నారు. ఆమెపై దాడి చేసి చంపుతామని బెదిరించారని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రామకృష్ణపూర్ ఎస్సై రవి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ఏపీపీ షహీన్‌సుల్తానా , కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీనివాస్ సహకారంతో లైజన్ ఆఫీసర్ గులాం దస్తగిరి సహకారంతో సాక్షులను ప్రవేశపెట్టగా వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో జడ్జి నేరస్తులు ఒక్కొక్కరికి నెల రోజుల సాధారణ జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

'పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

ఏసీసీ, జూన్ 19: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు, షూ, టై, బెల్టులు అమ్ముతున్న శ్రీచైతన్య పాఠశా లపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. బుధవారం డీఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా పలువురు మాట్లాడారు. జిల్లాలో అనేక పాఠశాలలు ధనార్జనే ధ్యే యంగా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయ న్నారు. అధికారులు వెంటనే వీటిపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్ర మంలో కన్వీనర్ అభిరామ్, కోకన్వీనర్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడిన ఒకరి రిమాండ్

రామకృష్ణాపూర్, జూన్ 19: చోరీలకు పాల్పడిన వ్యక్తిని బుధవారం పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. మంచిర్యాల పట్టణంలోని రెడ్డికాలనీలో నివాసముండే నాన్నపు రాజు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి అప్పుల పాలు అయ్యాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నెల 16న గద్దెరాగడిలోని రోడ్ నంబర్ 36 మల్లికార్జున నగర్ అమ్మ గార్డెన్ ఏరియాలో ఇంటికి తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి లాప్ టాప్ దొంగలించాడు. అలాగే పోచమ్మ ఆలయం ఏరియాలో గద్దెరాగడి వద్ద ఇంటికి తాళం వేసి ఉన్న ఇంట్లో లాప్‌టాప్ దొంగతనం చేశారు. ఈ నెల 19వ తేదీన క్యాతన్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఎస్సై వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన స్కూటీని త నిఖీ చేయగా అందులో లాప్‌టాప్స్ దొరికినట్లు సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ అజయ్, జంగు, సంపత్‌లను సీఐ, ఎస్సైలు ప్రత్యేకంగా అభినందించారు.

పార్కు ఏర్పాటుకు స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 19: పట్టణంలో థీమ్ పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నామని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అధికారులతో కలిసి బుధవారం పట్టణంలోని శ్రీనివాసగార్డెన్స్, రాముని చెరువు ప్రాంతాలతో పాటు ఐబీ చౌరస్తా, ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పార్కు కోసం స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నామని చెప్పారు. పట్టణంలో ఐబీ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు అన్ని అను మతులతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండ డంతో పనులను నిలిపివేశామని, త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రజలకు ఉపయోగపడేలా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మధు, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువు మత్తడి పునర్నిర్మాణం

ఏసీసీ, జూన్ 19: నీటి పారుదల శాఖ, మున్సిపల్ అధికారులు మంచిర్యాల పట్టణంలోని పోచమ్మ చెరువు మత్తడి పునర్నిర్మాణం బుధవారం చేపట్టారు. బీజేపీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్‌రావు అధికారులతో కలిసి చెరువును సందర్శించారు. ఆయన మాట్లాడుతూ చెరువులో నీటిని బయటకు పంపి చెరువును కబ్జా చేయాలని కొంత మంది రియల్ ఎస్టేట్ మాఫియా చేసిన విధ్వంసంపై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించి మత్తడిని పునర్ నిర్మించారన్నారు. మంచిర్యాల పట్టణంలోని చెరువులు, కుంటలు కబ్జాదారుల కబంద హస్తాల్లో చిక్కుకుని కనుమరుగైపోతున్నాయన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెరువు లను, కుంటలను రక్షించడానికి ప్రత్యేక మైన జీవోను విడుదల చేసి చెరువుల హద్దులను , శిఖం భూములను గుర్తించి జియోట్యాగింగ్ చేపట్టడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలు చెరువులను కాపాడడానికి కమిటీలను వేసుకోవాలని పిలుపునిచ్చారు.

దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 19: గ్రూప్ 2 ఉచిత గ్రాండ్ టెస్టుల కోసం దరఖాసులు స్వీకరిస్తున్నామని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్, స్టడీ సర్కిల్ సంచాలకులు ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 5 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 08732-221280లో సంప్రదించాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థుల నుంచి సివిల్స్‌లాంగ్ టర్మ్ శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తె లిపారు. జూలై 3లోగా హైద్రాబాద్‌లోని సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని టీసీబీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. 150 మందికి శిక్షణ అందించనున్నారని. వివరాలకు 08732-221280లో సంప్ర దించాలని తెలిపారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం



గజమాలతో సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

జన్నారం, జూన్ 19: ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆదిలా బాద్ ఎంపీ నగేష్ అన్నారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ నుంచి రేండ్లగూడ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పైడిపెల్లి గార్డెన్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి చేస్తున్న సేవలను ప్రజలు మర్చిపోలేదన్నారు.మూడో సారి ప్రధానిగా మోదీ ఎన్నిక కావడం గొప్ప విషయమన్నారు.దేశ ప్రగతికి, ప్రజల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి చేస్తారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. అనంతరం మండల నాయకులు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ , జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు, నాయకులు చందు, తిరుపతి, కొంతం శంకరయ్య, బద్రినాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ బాధితులను ఆదుకుంటాం

శ్రీరాంపూర్, జూన్ 19: సికిల్‌సెల్ బాధితులను ఆదుకుంటామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ అన్నారు. సికిల్‌సెల్ నివారణ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్‌లోని వృత్తి శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు సికిల్‌సెల్ సమస్య ఉంటుందన్నారు. జనాభాల్లో 100 మందిలో ఐదుగురు తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధి రాకుండా నివారించవచ్చని తెలిపారు. అనంతరం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇటీవల అవార్డు అందుకున్న వీటీసీ హెడ్ ఓవర్‌మెన్ రాజ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ రామారావు, హెడ్ ఓవర్ మెన్ రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు చుంచు శంకర్ వర్మ, సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్లు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 19: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కుమార్ దీపక్‌ను బుధవారం రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సత్తయ్య, సత్యనారాయణరెడ్డి, మహేందర్, తిరుపతి, రాజయ్య, సారంగపాణి, రవికుమార్, ప్రసాద్ దతితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

మందమర్రిరూరల్(కాసిపేట), జూన్ 19: కాసిపేట మండలంలోని గట్రావుపల్లి నుంచి ఆర్టీసీ బస్సును బుధ వారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పలువురు మాట్లాడుతూ గతంలో ఈ బస్సు మల్కేపల్లి, లక్ష్మీపూర్, వెంకటాపూర్, సోనాపూర్, గట్రావుపల్లి వరకు నడిచేదని చెప్పారు. రాత్రి వేళలో ఈ ప్రాంతాల్లో దయ్యాలు తిరుగుతున్నాయనే నెపంతో గిరి జన ప్రాంతాలకు బస్సులను నిలిపివేశారని తెలిపారు. దీంతో ప్రజలు ఆర్టీసీ బస్సు లేక ఇబ్బందులు పడుతుండడంతో అధికారు లకు వినతి పత్రాలు అందించారన్నారు. బస్సు లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు విన్నవించగా ఆయన ఆర్టీసీ డిపో అధికారులతో మాట్లాడడంతో బస్సు మళ్లీ ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో గట్రావ పల్లి మాజీ సర్పంచు పెంద్రం రాజు, గణపతి, ప్రభాకర్, అచ్చుత్, శంకర్, బాదు, రాజు, ఇస్రు, కనకరాజు, అనంతరావు, రషీద్,ఖాదర్, బాపురావు, మురళి పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



మందమర్రిలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి

ఏసీసీ, జూన్ 19: కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, హేమలత, బానేష్, వసుంధరల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి పార్లమెంట్ సేవాదల్ కార్యాలయంలో బుధవారం రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాదల్ ఇన్‌చార్జీ డాక్టర్ నీలకంటేశ్వర్‌రావు కేక్ కట్ చేశారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆనంద నిలయం వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జైనుల్ అబ్దీన్, వనజ, నాయకులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలోని మనో వికాస్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన కేక్‌ను చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు కట్‌చేసి విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మంద తిరుమల్, పైడిమల్ల నర్సింగ్, పాషా, దుర్గం ప్రభాకర్, రాయబారపు కిరణ్, జావిద్‌ఖాన్, ఎర్ర రాజు, సరిత, తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఉపేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్‌లు కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో దేవి భూమయ్య, గడ్డం రిజిని, జమీల్, ఆసిఫ్, కనకం రాజు, అందుగుల శ్రీనివాస్, తుంగపిండి విజయ్, శ్రీనివాస్, రాంబాబు, సత్యం, రజిత, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం హైద్రాబాద్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్‌కుమార్ పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు.

బెల్లంపల్లి: పట్టణంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో బెల్లంపల్లి ఎ మ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి కేక్ కట్ చేసి నాయకులకు పంచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. తాండూర్‌లో ఐబీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, నాయకులు మురళి, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ శంకర్, రత్నాకర్‌రావు, మహేందర్‌రావు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరులో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు సూర్య, మండల మాజీ అధ్యక్షుడు అంకాగౌడ్, నాయ కులు రాకేష్, లక్ష్మణ్, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, మహేష్, సుల్తాన్, కమలాకర్, సుమంత్, ప్రసాద్, బానేష్, రవి, శ్రావణ్, మధు, షాహీర్, అశోక్ పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసివుల్లా, పట్టణాధ్యక్షుడు రమేష్, ఫియాజుద్దీన్, ఇందయ్య, లక్ష్మణ్,పద్మారావు, సాధుపాషా, రజాక్, బాపన్న, భూమన్న, గంగయ్య, బుచ్చిబాబు,రాజేశం, కలీం, అజార్, రసూల్, అజ్మత్, ప్రవీణ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, పలిగిరి కనకరాజు, శివకుమార్, రాజేష్, బత్తుల వేణు, వెంకటేశ్వర్లు, అఫ్జల్ లాడెన్, మరపల్లి రాజయ్య, గూడ సత్తయ్య, నక్క శ్రీనివాస్, గండి కుమార్, కుర్మా సురేందర్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్: లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని స్థానిక విశ్రాంతి భవన్‌లో బుధవారం కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్,పట్టణాధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రవికుమార్, శ్రీధర్, స్వామి, రాజన్న, అమీర్, సతీష్, చంద్రమౌళి, శ్రీకర్,రాజేష్, రాకేష్ పాల్గొన్నారు.

నస్పూర్: మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి, సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు నూనె మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ధరణి మధుకర్, సతీష్, చంద్రయ్య, రమేష్, పోశం పాల్గొన్నారు.



మంచిర్యాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బెల్లంపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి